క్లుప్తంగా

సాగర తీరం.. ప్రతిధ్వనించిన హరినామం



సాగరతీరంలో సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

బీచ్‌రోడ్డు: విశ్వ శాంతి కోరుతూ హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరి నామ నగర సంకీర్తనతో సాగరతీరం హోరెత్తిం ది. శుక్రవారం బీచ్‌రోడ్డులోని అన్నమాచార్యుల విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ నగర సంకీ ర్తన ఆర్కే బీచ్, వరుణ్ ఐనాక్స్, పాండురం గాపురం మీదుగా తిరిగి అన్నమాచార్యుల విగ్రహం వరకు సాగింది. సంకీర్తన అనంతరం హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించన భక్తదాస మాట్లాడుతూ కలియుగం లో సంకీర్తన ప్రాముఖ్యతను భక్తులకు వివరిం చారు. ఆధ్యాత్మిక అవగాహన లేకపోవడం వల్లనే ప్రజలు ప్రశాంతత లేకుండా మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారన్నారు. ఈ సంకీర్తన యజ్ఞాల ద్వారా ప్రజలు భేదాలు మరచి, ఐక్యతతో ఉంటారని.. ప్రశాంతత పొందగ లుగుతారని చెప్పారు. కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నిల్వ నీటి తొలగింపుతో దోమల వ్యాప్తికి చెక్




నిల్వ నీటిని పరిశీలిస్తున్న హెల్త్ అసిస్టెంట్

మద్దిలపాలెం : దోమల వృద్ధిని అరికట్టడానికి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగిం చాలని జిల్లా మలేరియా విభాగం హెల్త్ అసి స్టెంట్ కె.వేణుగోపాల్ అన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం శివాజీపాలెం పరిసరాల్లో నీటి నిల్వల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ మలేరియా విభాగం సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో నీటి నిల్వల ద్వారా దోమల ఉత్పత్తి చెందే విధానాన్ని వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ప్రతి శుక్రవారం విధిగా నీటి నిల్వల తొలగింపు ప్రక్రియ చేప ట్టాలన్నారు.

బైబిల్ అండ్ క్రైస్తవ సాహిత్య ప్రదర్శన

బీచ్‌రోడ్డు: బైబిల్ అండ్ క్రైస్తవ సాహిత్య ప్రదర్శ నను జైల్ రోడ్డులోని ది ఇండియన్ పెంతుకో స్టల్ చర్చ్ ఆఫ్ గాడ్ నందు ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు రూఫస్ తెలిపారు. ఈ మేరకు ప్రదర్శన వివరాలను శుక్రవారం ఆయన మీడియాకు వివరించారు. క్రైస్తవ సాహిత్యాన్ని నేటి తరానికి పుస్తకాల రూపంలో అందించేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేక రకాలైన బైబిల్స్ ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచి నట్లు తెలియజేశారు.

అభివృద్ధి చేసిన పార్క్ పునఃప్రారంభం



శిలా ఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఏయూక్యాంపస్ : స్థానిక 20వ వార్డులో జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసిన రామరాజు నగర్ పార్క్‌ను ఎంపీ, విశాఖ తూర్పు వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. రూ 15.5 లక్షల వ్యయంతో పార్క్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు పూర్తిస్థా యిలో అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మువ్వల లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

సరికొత్తగా జూ క్యాంటీన్

- ఇరువైపులా టెంట్లతో షెల్టర్లు
- సాగర్ గేటు వద్ద విలేజ్ థీమ్ రెస్టారెంట్



జూ సాగర్ గేటు వద్ద సిద్ధం చేస్తున్న విలేజ్ థీమ్ రెస్టారెంట్



జూలో మెరుగులు దిద్దుకుంటున్న క్యాంటీన్

అరిలోవ: ఇందిరాగాంధీ జూ పార్కులో క్యాంటీన్ కొత్తరూపు సంతరించుకుంటోంది. కొద్ది నెలలుగా మూతపడిన ఈ క్యాంటీన్‌ను ఇప్పుడు సరికొత్తగా తీర్చిదిద్దుతున్నారు. క్యాంటీన్‌కు కొత్తదనం తీసు కురావడంతో పాటు సందర్శకులకు హైజెనిక్ ఫుడ్ అందించాలని భావించిన అధికారులు కాంట్రాక్ట ర్‌ను మార్చి, సదరన్ ఫుడ్స్ నిర్వాహకులకు కాం ట్రాక్ట్ అప్పగించారు.

జూ పార్కులో బయోస్కోప్, నీటి ఏనుగుల ఎన్‌క్లో జర్ ఎదురుగా ఉన్న క్యాంటీన్‌కు కలర్ పెయింటిం గ్ చేస్తున్నారు. దీని లోపల సందర్శకులు కూర్చు నేందుకు వీలుగా కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటు చేశారు. క్యాంటీన్‌కు ఇరుపక్కలా పార్కుల్లో 10 టెం ట్లు వేసి అంబ్రెల్లా షెల్టర్స్ (గొడుగు షెల్టర్లు) ఏర్పాటు చేశారు. జూ పార్కుకు వెళ్లే కుటుంబ సభ్యులు క్యాంటీన్‌లో ఫుడ్ కొనుగోలు చేసి, ఈ షెల్టర్స్ వద్ద అందరూ ఒకేచోట కూర్చొని తినడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు.



క్యాంటీన్‌కు ఇరుపక్కలా పార్కుల్లో సందర్శకుల కోసం టెంట్‌లతో వేసిన షెల్టర్లు

రెండు గేట్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు

జూలో జాతీయ రహదారిని ఆనుకుని ప్రధాన ద్వారం, బీచ్‌రోడ్డును ఆనుకుని సాగర్ ద్వారం వద్ద ప్రత్యేకంగా రెండు క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన ద్వారం దాటి లోపలకు ప్రవేశించగానే ఎడమ వైపు ఏర్పాటు చేస్తున్న మినీ క్యాంటీన్‌లో వాటర్ బాటిళ్లు, కూల్ డ్రింక్‌లు, బిస్కెట్లు తదితరా లను అందుబాటులో ఉంచుతున్నారు. సాగర్ గేటు వద్ద మాత్రం వినూత్నంగా విలేజ్ థీమ్ రెస్టారెంట్ పేరుతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ గడ్డితో గొడుగు మాదిరిగా పాకలు వేసి, అందులో ఒక కుటుంబానికి సరిపడే విధంగా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనం, చెట్ల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో ఈ గడ్డి పాకలు వేస్తున్నారు. వీటితో పాటు జూ సావనీర్ ఎదురుగా కొలను ఒడ్డున ప్రత్యేకంగా బేకరీ పదార్థాల కౌంటర్ ఏర్పాటు చేస్తున్నారు.

మంచి ఫుడ్ అందించాలనే..

జూ పార్కుకు వచ్చే సందర్శకులకు హైజెనిక్ ఫుడ్ అందించాలనే ఆలోచనతో క్యాంటీన్ మార్పు చేస్తున్నాం. సందర్శకులకు మంచి ఆహారం అంద జేయాలనే నిబంధనలతో కొత్తవారికి కాంట్రాక్టర్ అప్పగించాం. దానివల్ల జూ పార్కు ఆదాయం కూడా పెరుగుతుంది. సందర్శకులకు కొత్తదనం పంచేలా ఈ ప్రయత్నం చేశాం.

– నందనీ సలారియా, జూ క్యూరేటర్

ప్రకృతి సమతుల్యతలో వృక్షాలు ప్రధానం



మొక్కలు నాటుతున్న రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్

ఏయూక్యాంపస్: ప్రకృతి సమతుల్యతను పరిరక్షిం చడంలో వృక్షాలు ప్రముఖ భూమిక పోషిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం పక్కనే నూతనంగా తీర్చి దిద్దిన క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం ఎంవీపీ కాలనీ, పాండురంగా పురం శాఖల సంయుక్త సహకారంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ధరిత్రీ పరిరక్షణలో వృక్షాలు ప్రధాన భూమిక పోషిస్తు న్నాయన్నారు. ప్రిన్సిపాల్ కార్యాలయం సిబ్బంది స్వయంగా తమ పరిసరాలను శుభ్రం చేసుకోవ డం, శ్రమదానం చేయడాన్ని అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విభాగాల సిబ్బంది కూడా తమ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహా రావు, లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎ.గోపాల రావు, అధ్యక్షుడు ఎం.పండు, సభ్యులు యు.ప్రకాష్, జానకి, ఇందిర, డీన్ డాక్టర్ జి.వీర్రా జు, ఫైనాన్స్ ఆఫీసర్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

బీచ్‌రోడ్డు : జీవీఎంసీ 22వ వార్డులోని తారా మసీద్ షాదీఖానా నిర్మాణం కోసం శుక్రవారం ఎం పీ, వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. తారా మసీదు సమీపంలో ఉన్న సామాజిక భవనం మొదటి అంతస్తులో సుమారు రూ. 40 లక్షల ఎంపీ నిధులతో షాదీఖానా నిర్మిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. రెండు నెలల వ్యవధిలో షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పులో వైసీపీ జెండా ఎగరే సేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఏ సమస్య ఉన్నా తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వార్డు వైసీపీ అధ్యక్షుడు పీతల గోవింద్, రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఐహెచ్ ఫారూకి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి. బాబా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, తారా మసీదు అధ్యక్షుడు ఎంఏ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లను ప్రోత్సహించాలి



సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు

ఏయూక్యాంపస్ : ట్రాన్స్‌జెండర్స్ నూతన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా వారికి కూడా అవసరమైన వృత్తి నైపుణ్యం అందించే ప్రయత్నం జరగాలని ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ ఆధ్వర్యంలో నీ తోడు సొసైటీతో సంయుక్తంగా నిర్వహించిన సోషల్ ఇం క్లూజన్ ఆఫ్ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ– ఏ వే ఫార్వర్డ్ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వారు ప్రస్తుతం చేస్తున్న యాచన వృత్తిని మానేసి గౌరవప్రదంగా జీవించే విధంగా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం స్వచ్ఛంద సం స్థలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంద న్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సుబ్బా రావు మాట్లాడుతూ సమాజంలో ట్రాన్స్‌జెండర్స్ అనేక రూపాల్లో వివక్షను, ఇబ్బందులను ఎదు ర్కొంటున్న విధానాన్ని వివరించారు. వీరిని సమా జం సానుకూలంగా స్వీకరించడం ఎంతో అవస రమన్నారు. న్యాయ కళాశాల ఆచార్యులు కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌ని సాధారణ పౌరులతో సమానంగా చూడాలని, వారి హక్కులను వారు పొందేలా అవగాహన కలి ్పంచాలన్నారు. చట్టబద్ధంగా వారికి సంక్రమించే హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. గం ట సుందర్ కుమార్, డాక్టర్ అమిత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఆరిలోవ : సబ్‌స్టేషన్ విమ్స్‌కు సంబంధించి 33/11 కేవీ కైలాసగిరి ఫీడర్ నిర్వహణ, హనుమంతవాక నుంచి విశాలాక్షినగర్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్ స్తం భాల తరలింపు పనులు చేపట్టనున్నందున శని వారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అం తరాయం కలగనుంది. ఈ సందర్భంగా విశాలాక్షిన గర్, రెవెన్యూ కాలనీ, కైలాసగిరి రోడ్డు, హనుమం తవాక కొండవాలు, బి.ఎస్.ఆర్. నగర్, తోటగరువు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏపీఈ పీడీసీఎల్ జోన్-3 ఈఈ పి. శ్రీనివాసరావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

19వ వార్డులో కొనసాగిన ఎంపీ ఎంవీవీ పాదయాత్ర



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీకాలనీ : ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ జనం కోసం.. జనంలోనే పేరిట చేపట్టిన పాదయాత్ర శుక్రవారం 19వ వార్డులో కొనసాగిం ది. ప్రజల నీరాజనాలు అందుకుంటూ తూర్పు నియోజవకర్గంలో విస్తృతంగా ఆయన పర్యటిస్తు న్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన 41వ రోజు 19వ వార్డులోని పెదజాలరిపేటలో వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మితో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజాకర్షక పాలనను వివరించారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగిన ఆయనకు పలువురు కార్యకర్తలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్య మవుతుందన్నారు. ఆయన పాలనలో ప్రతి ఇంటికి మంచి జరిగిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక సీట్లతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

108 రౌండ్లు.. 1,296 సూర్యనమస్కారాలు



ఆక్సిజన్ టవర్స్‌లో యోగా చేస్తున్న నివాసులు



ఆక్సిజన్ టవర్స్‌లో ఆసనాలు వేయిస్తున్న వెంకటరమేష్

సీతమ్మధార: రథసప్తమి సందర్భంగా శుక్రవారం సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో యోగా మాస్టార్, ఉచిత యోగా సంస్థల వ్యవస్థాపకుడు వెంకటర మేష్ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాల కార్య క్రమం నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులతో 108 రౌండ్ల (1,296) సూర్యనమస్కారాలు చేయిం చి, ఆసనాలు వేయించారు. యోగాలో మెల కువలు నేర్పించారు. యోగా సాధనతో మరింత ఆరోగ్యంగా ఉండవచ్చని వెంకటరమేష్ తెలిపారు. కార్యక్రమంలో యోగా గురువు యోగా రాజు, ఓం యోగా సెంటర్ ప్రెసిడెంట్ శాం తారామ్, ఏయూ యోగా డైరెక్టర్ భానుకుమార్, ఆక్సిజన్ టవర్స్ జనరల్ సెక్రటరీ పూనూరు దేవ రాజ్‌రెడ్డి, కాశీవిశ్వనాథ్, కె.శ్రీనివాసరావు, రవీం ద్ర మేగపాటి, మాజీ వీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష దైవానికి ప్రత్యేక పూజలు

- భక్తిశ్రద్ధలతో రథసప్తమి
- సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న భక్తులు



శ్రీకృష్ణాపురం వద్ద ఏడు గుర్రాల రథంపై సూర్య భగవానుడు



కొత్త వెంకోజీపాలెంలో సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు



హెచ్‌బీకాలనీలో సూర్యదేవుని ఆలయంలో అభిషేకాలు

ఆరిలోవ : జీవీఎంసీ 13వ వార్డు పరిధి శ్రీకృష్ణా పురం వద్ద సూర్యదేవుని ఆలయం శుక్రవారం భక్తు లతో సందడిగా మారింది. రథసప్తమిని పురస్కరిం చుకుని ఇక్కడి స్వామిని వందల మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామికి పూజలు చేశారు. నగరంలో ఇదొక్కటే సూర్య దేవాలయం కావడంతో గోపాలపట్నం, సింహాచలం, వేపగుం ట, శ్రీకృష్ణాపురం, పైనాపిల్‌కాలనీ, ఆరిలోవ, విశాలాక్షినగర్, మద్దిలపాలెం, ఎంవీపీకాలనీ, అక్క య్యపాలెం, భీమిలి, ఆనందపురం, రుషికొండ, ఎం డాడ, పెందుర్తి, సబ్బవరం పరిసర ప్రాంతాల నుం చి అధిక సంఖ్యలో భక్తులు స్వామి దర్శనం చేసుకు న్నారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు ఇక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదం, మంచినీరు సరఫరా చేశారు.

కొత్త వెంకోజీపాలెం, హెచ్‌బీకాలనీలో..

మద్దిలపాలెం : ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారా యణ స్వామి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కొత్త వెంకోజీపాలెంలోని శ్రీ గౌరీ జ్ఞానలింగేశ్వరాలయం ప్రధానార్చకులు ఆరవెల్లి సూర్యప్రకాష్ శర్మ అభిలషించారు. రథసప్తమిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నుంచి సూర్యదేవునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరి పారు. అర్చకులు సుబ్రహ్మణ్యశాస్త్రి, బాల భాస్కర శర్మ పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీ శివాలయంలో వేంచేసిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక అర్చనలు, అభిషే కాలు నిర్వహించారు. అనంతరం సూర్యనారాయణ స్వామికి కల్యాణం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

20వ వార్డులోని పలు దేవాలయాల్లో..

ఏయూక్యాంపస్ : జీవీఎంసీ 20వ వార్డులోని పలు దేవాలయాల్లో సూర్యనారాయణమూర్తికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. పెదవాల్తేరులోని వేంకటే శ్వర స్వామి ఆలయంలో ఉన్న సూర్యనారాయణ స్వామికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు జరిపారు. ఆవు పాలు, పంచామృతాలు, పండ్ల రసాలతో స్వామికి అభిషేకం చేశారు. అనంతరం స్వామికి చందనం పూసి విశేషంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించు కున్నారు. భక్తులకు ఆలయ పురోహితులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈస్ట్‌షిర్డీ ఆలయంలోని సూర్యనారాయణ స్వామిని, లలితా పీఠంలో సూర్య నారాయణ స్వామిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఏయూ యోగా కేంద్రంలో..



యోగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు



పెదవాల్తేరు వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయంలో గల సూర్యనారాయణస్వామి

ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో రథస ప్తమిని పురస్కరించుకుని ఉదయం సూర్య నమ స్కారాలు చేశారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నర సింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యక్షదైవంగా భారతీయులు సూర్యనారాయణ మూర్తిని పూజిం చడం ఆన వాయితీ అన్నా రు. మానసిక వికాసానికి, ప్రశాంతతకు యోగా అత్యు త్తమ సాధనమన్నారు. ఏయూ యోగా కేంద్రం నగ రవాసులకు అత్యుత్తమ సేవలందిస్తోందన్నారు. యోగా విభాగం విద్యార్థు లు సూర్యనమస్కారాలు సాధన చేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెరపైకి మరోసారి రింగు వలల వివాదం



జాలరిపేటలో పోలీసుల బందోబస్తు

ఎంవీపీకాలనీ: రింగువలల వివాదం మరోసారి తెర పైకి వచ్చింది. రింగు వలల వేట గత కొంతకాలంగా మత్స్యకారుల మధ్య వివాదాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. రింగు వలల వేటను తొలినుంచి 19వ వార్డు వాసవానిపాలెం, జాలరి ఎండాడ మత్స్య కారులు స్వాగతిస్తుండగా, పెదజాలరిపేట మత్స్యకా రులు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య గతంలో భారీస్థాయిలో ఘర్షణలు తలెత్తాయి. తీవ్రస్థాయిలో ఆస్తినష్టం కూడా జరిగింది. ఈ నేప థ్యంలో ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కరించేం దుకు కలెక్టర్ ఆదేశాలతో మత్స్యకార శాఖ పలు సమావేశాలు నిర్వహించింది. పలుమార్లు ఇరువర్గాల మధ్య ఈ సమావేశాలు జరిగినా వివాదం కొలిక్కిరా లేదు. అయితే వాసవానిపాలెం, జాలరి ఎండాడ మత్స్యకారులు రింగువలలతో వేట వెళ్లేందుకు సిద్ధ మయ్యారు. దీంతో మరోసారి గొడవలు జరిగే అవ కాశం ఉండటంతో పోలీసులు భారీ ఎత్తున బం దోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాత్రి పూట కూడా పోలీసు బందోబస్తు కొనసాగుతోంది. పోలీసు ఉన్నతాధికారులు ఆయా మత్స్యకార గ్రామాల పెద్దలతో చర్చలు జరుపుతున్నారు.

సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక నేడు

గాజువాక : గుంటూరు జిల్లాలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించనున్న 33వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనేం దుకు ఉమ్మడి విశాఖ జిల్లా జట్లను శనివారం ఎం పిక చేయనున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జె.ఎస్.వి.ప్రసాదరెడ్డి తెలిపారు. ఎంపిక పోటీలు పెదగంట్యాడ మండలం నడుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించను న్నట్టు తెలియజేశారు. 16 ఏళ్ల లోపు వయసు, 55 కేజీల బరువు గలవారు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన వచ్చన్నారు. వివరాల కోసం 96666 55355, 80084 85344 నంబర్లలో సంప్రదించాలన్నారు.

'నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్'కు ఎంపికలు



మాట్లాడుతున్న మహేశ్వరరావు

బీచ్ రోడ్డు: దేశ పార్లమెంటును యువతకు పరి చయం చేసేందుకు భారత ప్రభుత్వం చేపడుతున్న నేషనల్ యూత్ పార్లమెంట్ ఉత్సవ్‌కు క్షేత్ర స్థాయి ఎంపికలను ప్రారం భించినట్లు జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి మహేశ్వ రరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బీచ్‌రోడ్డులోని నెహ్రూ యువ కేంద్రం కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లాల యువతకు వక్తృత్వ పోటీలు నిర్వహిం చారు. శనివారం శ్రీకాకుళం, యానాం జిల్లాలకు చెందిన యువతకు పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తారని, రాష్ట్రం నుంచి 35 మందిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన వారికి నగదు బహుమతి ఉంటుందన్నారు. శుక్రవారం నిర్వహిం చిన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ జె.అ రుణ, డాక్టర్ కె.అనిత, డాక్టర్ శీతల్ తదితరులు వ్యవహరించారు.

484 మందికి వైద్య సేవలు

మహారాణిపేట: పెందుర్తి మండలం సరిపల్లి పీహె చ్‌సీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభించిం ది. శిబిరాల్లో మొత్తం 484మంది పేర్లు నమోదు చేసు కున్నారు. స్పెషలిస్టు వైద్యులు గైనకాలజిస్టు,జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్,డెంటల్ వైద్యులు సేవలందిం చారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జ గదీశ్వరరావు తెలిపారు. వైద్య శిబిరాన్ని నోడల్ అధికారి డాక్టర్ ఉమావతి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

20న శిబిరాలు జరిగే ప్రాంతాలు

ఈనెల 20న భీమిలి మండలంలోని ఆర్.తాళ్లవలస సచివాలయం పరిధిలోని అమనాం, పద్మనాభం మండలంలో రేవిడి,ఆనందపురం మండలంలో పాలవలస గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతాయని డీఎంహెచ్‌వో తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

బీచ్‌రోడ్డు : ఇంటి వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం చోరీ అయినట్లు మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం రామా టాకీస్ ఎదురుగా నివసిస్తున్న వినయ్ దినకర్ బుధవారం రాత్రి 9.30 గంటలకు తన యమహా ద్విచక్ర వాహనం (ఆర్15వి2 టిఎస్07 ఈహెచ్1255) ఇంటి వద్ద పార్కింగ్ చేశారు. మరుసటి రోజు గురువారం ఉదయం 10 గంటలకు చూసేసరికి వాహనం కనిపించ లేదు. దీంతో బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో వెతికారు. వాహనం లభ్యం కాకపోవటంతో శుక్రవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తీరంలో భారీ టేకు చేప కళేబరం

కొమ్మాది : సాగర్‌నగర్ బీచ్ తీరానికి శుక్రవారం సాయంత్రం భారీ టేకు చేప కళేబరం కొట్టుకొచ్చింది. ఇది సుమారు 50 కేజీల బరువు ఉంటుందని, సముద్రంలో చలి తీవ్రత అత్యధికంగా ఉన్నప్పుడు ఇవి మృత్యువాత పడు తుంటాయని, దీని తోకలో విషం ఉంటుందని ఇక్కడ మత్స్యకారులు తెలిపారు. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు ఆసక్తిగా ఈ చేపను తిలకించారు. వేటకు వెళ్లినప్పుడు అప్పుడప్పుడు ఇవి వలకు చిక్కుతాయని ఇక్కడ మత్స్య కారులు తెలిపారు.